ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 07.03.2025 సమయం: 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర పాలిత ప్రాంతాలైన దాదర్ నగర్ హవేలి, డయ్యూ డమన్ లు భారత వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయని ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు.
2. కృత్రిమ మేధా చోదక పరిశ్రమల తరాన్ని సిద్ధం చేయడంలో పరిశ్రమలు, విద్యా సంస్థల సమన్వయం కావాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్ స్పష్టం చేశారు.
3. బహుళ రంగ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరపడానికి భారత్, అమెరికాలు ముందుకు వెళుతున్నాయని విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపింది.
4. సిరియాలోని లటాకియా ప్రావిన్స్ లో ఈరోజు భద్రతా బలగాలకు, పదవీచ్యుతుడైన బషర్ అల్ అసద్ కు చెందిన సాయుధ విధేయులకు మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణల్లో 16 మంది భద్రతా సిబ్బందితో పాటు, 70 మంది చనిపోయారు.

NEW EVE. PM - GUJARAT VISIT

కేంద్ర పాలిత ప్రాంతాలైన దాదర్ నగర్ హవేలి, డయ్యూ డమన్ లు భారత వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయని ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు. ఈ కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదర్శ రాష్ట్రంగా మార్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. సిల్వాస లో ఒక బహిరంగ సభలో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ... సంవత్సర కాలంలో ఈ కేంద్రపాలిత ప్రాంతం ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలు, అనుసంధానం, ఆరోగ్యరక్షణ, విద్య, పర్యాటకం విషయంలో ప్రత్యేక గుర్తింపును సాధించిందని అన్నారు.

(పి.ఎమ్ బైట్)

అక్కడ రోడ్డు, రైలు మార్గాల అభివృద్ధి పర్యాటకానికి పెద్ద బలం చేకూర్చాయని అంటూ ఆయన ఆప్రాంతంలో కొనసాగుతున్న అనేక ప్రాజెక్టుల గురించి వివరించారు. ఈ కేంద్ర పాలిత ప్రాంతం దేశంలో పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి చెందిందని చెప్పారు. అంతకుముందు ప్రధానమంత్రి సిల్వాస లో మొదటి దశ నమో ఆసుపత్రి ప్రారంభోత్సవం చేశారు. 450 పడకలు గల ఈ ఆసుపత్రిని 460 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించారు. 2 వేల 587 కోట్ల రూపాయల వ్యయం కాగల 62 ప్రాజెక్టులకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సాయంత్రం ప్రధానమంత్రి గుజరాత్ లోని సూరత్ కి వెళ్ళి సూరత్ ఆహార భద్రత స్థిరీకరణ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద దాదాపు 2 లక్షల మంది లబ్ది పొందుతారు. రేపు నరేంద్రమోది అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవ్సారీలో లక్ పతి దీదీ సమ్మిళనంలో పాల్గొంటారు. 25 వేలకు పైగా స్వయం సహాయక సంఘాలకు చెందిన 2 లక్షల 50 వేల మంది మహిళలకు 450 కోట్ల రూపాయలను ఆయన పంపిణీ చేస్తారు.

ఎన్.ఎస్.డి.

PM MAURITIUS VISIT

ప్రధానమంత్రి నరేంద్రమోది ఈ నెల 11వ తేదీ నుంచి రెండు రోజుల పాటు మారిషస్ లో పర్యటిస్తారు. ఈమేరకు ఈ మధ్యాహ్నం కొత్త ఢిల్లీలో విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ఈ నెల 12న మారిషస్ జాతీయ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా

పాల్గొంటారు. భారత నౌకాదళం షిప్ తో పాటు, భారత రక్షణ దళాల కంటింజెంట్ ఈ వేడుకల్లో పాల్గొంటుంది. ఈ పర్యటన కాలంలో ప్రధానమంత్రి ఆ దేశ అధ్యక్షుడిని కలుసుకుంటారు. ప్రధానమంత్రితో, ఇతర సీనియర్ నేతలతో పలు సమావేశాలు నిర్వహిస్తారు.

ఎన్.ఎస్.డి.

VAISHNAW IT CONCLAVE

కృత్రిమ మేధా చోదక పరిశ్రమల తరాన్ని సిద్ధం చేయడంలో పరిశ్రమలు, విద్యా సంస్థల సమన్వయం కావాలసిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్ స్పష్టం చేశారు. కొత్త ఢిల్లీలో ఈరోజు ఒక సదస్సులో వైష్ణవ్ మాట్లాడుతూ... దేశంలో 240 విశ్వవిద్యాలయాల్లో ప్రపంచ ప్రముఖ సంస్థల నుంచి పొందిన కృత్రిమ మేధా, సెమి కండెటర్ డిజైన్ టూల్స్ ఉన్నాయని అన్నారు. మరో వంద విద్యా సంస్థలు కూడా ఈ తరహా సౌకర్యాలు పొందాలని అన్నారు. మన దేశం సొంత సాంకేతిక పరిజ్ఞానాలు, ఉత్పత్తులను అభివృద్ధి చేసుకొని ప్రపంచ స్థాయిలో అగ్రశ్రేణిలో ఉన్న ఐదు సాంకేతిక శక్తి దేశాలలో ఒకటిగా ఉండాలని ఆకాంక్షించారు. మన దేశంలో ప్రతిభను పెంపొందించాలని, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించి ప్రపంచ శ్రేణి డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో మేటిగా నిలవాలని అన్నారు.

ఎన్.ఎస్.డి.

JAISHANKAR – DUBLIN

యూరప్ తో మన దేశానికి సంబంధాలు ఈనాడు అధికమవుతున్నాయని, అలాగే మన దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి పెరుగుతోందని విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ జైశంకర్ అన్నారు. ఈరోజు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ డబ్లిన్ లో ఆయన ప్రసంగిస్తూ... ఇటీవల యూరిపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఊర్సులా వ్యాన్డర్ లేయన్ 21 మంది కమిషనర్ లతో భారతదేశం సందర్శించారని తెలిపారు. భారత్ యూరేపియన్ యూనియన్ లు గత 23 సంవత్సరాల నుంచి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంప్రదింపులు జరుపుతున్నాయని, ఈ సంవత్సరంతో ఈ సంప్రదింపులు ముగుస్తాయని చెప్పారు. ప్రపంచంలో భారత్ ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, ఈ దశాబ్దం చివరికి ఖచ్చితంగా మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా

అవతరిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్ – ఐర్లాండ్ మధ్య అత్యధిక స్థాయిలో వాణిజ్యం కొనసాగుతోందని, ప్రముఖ కంపెనీలు పరస్పర దేశాలలో ఏర్పాటై, పరస్పర ఆర్థిక వ్యవస్థలకు దోహదపడుతున్నట్లు తెలిపారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల గురించి డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ... ఇరు దేశాల మధ్య ప్రస్తుతం దాదాపు 16 బిలియన్ పౌండ్లకు పైగా వాణిజ్యం జరుగుతోందన్నారు.

ఎస్.ఎస్.డి.

**బ్రేక్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ని సబ్ స్క్రైబ్ చేయండి.

MEA – BRIEFING

బహుళ రంగ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరపడానికి భారత్, అమెరికాలు ముందుకు వెళుతున్నాయని విదేశాంగ శాఖ తెలిపింది. కొత్త ఢిల్లీలో ఈరోజు విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ... గత నెల్లో ప్రధానమంత్రి నరేంద్రమోది అమెరికా పర్యటనలో ఇరు దేశాలు పరస్పర ప్రయోజనకరమైన బహుళరంగ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై సంప్రదింపులు జరపనున్నట్లు ప్రకటించారని చెప్పారు. వాణిజ్య పరిశ్రమ శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికా పర్యటనలో ఆ దేశ విదేశాంగ మంత్రిని కలుసుకొన్నారని చెప్పారు. ద్వైపాక్షిక వాణిజ్యం మరింత బలోపేతం చేసుకోవడానికి, మార్కెట్ సౌలభ్యం పెంచుకోవడానికి, సుంకాలు, సుంకేతర ఆంక్షలను తగ్గించుకోవడానికి ఈ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదురుతుందని రణధీర్ జైస్వాల్ తెలిపారు.

(సౌండ్ బైట్)

ఎస్.ఎస్.డి.

FUR. REV. TN ACCIDENT

తమిళనాడులో తిరుత్తని షోలింగూర్ జాతీయ రహదారిపై ఈ సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు చనిపోయారు. 20 మందికి పైగా గాయపడ్డారు. ఒక టిప్పర్ ప్రభుత్వ బస్సును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని, గాయపడ్డవారిని తిరుత్తని, ఇతర సమీప ఆసుపత్రులకు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

ఎన్.ఎస్.డి.

SYRIA VIOLENCE

సిరియాలోని సముద్ర తీర లటాకియా ప్రావిన్స్ లో ఈరోజు భద్రతా బలగాలకు, పదవీచ్యుతుడైన దేశాధ్యక్షుడు బషర్ అల్ అసద్ కు చెందిన సాయుధ విధేయులకు మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణల్లో 16 మంది భద్రతా సిబ్బందితో పాటు, 70 మంది చనిపోయారు. కొండలతో కూడుకున్న ఈ తీర ప్రావిన్స్ లో అసద్ విధేయులను మట్టుబెట్టేందుకు భద్రతా బలగాలు సైనిక చర్య చేపట్టడంతో ఈ రక్తపాతం జరిగింది. అసద్ తరానికి చెందిన కమాండర్ సుహేల్ అల్ హసన్ - భద్రతా సిబ్బంది జబ్లాహ్ లో ప్రభుత్వ భద్రతా పెట్రోలింగ్, చెక్ పాయింట్లపై దాడి చేయడంతో ఈ ఘర్షణ ప్రారంభమైంది. దీనికి ప్రతీకారంగా ప్రభుత్వ బలగాలు లటాకియాలోని ఒక గ్రామంపై హెలికాప్టర్ తో దాడి చేశాయి. శాంతి భద్రతలను పునరుద్ధరించేందుకు జబ్లాహ్ చుట్టు పక్కల భద్రతా బలగాలను మోహరించారు.

ఎన్.ఎస్.డి.

SOUTH KOREA – PREZ RELEASE

దక్షిణ కొరియాలో మార్షల్ లా ప్రకటనకు సంబంధించి పదవీచ్యుతుడైన దేశాధ్యక్షుడు యూన్ సుక్ ఏల్ అరెస్టును జిల్లా న్యాయస్థానం రద్దు చేసింది. దీంతో ఆయనను విడుదల చేశారు.

ఏల్ నిర్బంధాన్ని రద్దు చేయాలని గత నెలలో ఆయన న్యాయవాదులు కోర్టులో పిటీషన్ వేశారు. ఈ నిర్బంధం చట్ట విరుద్ధమని, ఆయనపై ఆరోపణలను దాఖలు చేయడంలో ప్రభుత్వ న్యాయవాదులు ఉద్దేశ్యపూర్వకంగా జాప్యం చేస్తున్నారని ఏల్ న్యాయవాదులు న్యాయస్థానంలో తెలిపారు. దీంతో ఏల్ ను న్యాయ స్థానం విడుదల చేసింది. ఆయనను భౌతికంగా నిర్బంధంలో ఉంచకుండా, విచారణ కొనసాగుతుంది.

ఎస్.ఎస్.డి.

**GAURAV::MADHVI EP-I 07.03.2025**

**NEW EVE. PM - GUJARAT VISIT**

Prime Minister Narendra Modi has called the Union Territory of Dadra and Nagar Haveli, Diu, and Daman the country's heritage and highlighted the efforts of his government to transform it into a model state with inclusive development. Addressing the public gathering at Silvassa, he said that over the years, the Union Territory has achieved a unique identity in development in terms of world-class infrastructure, connectivity, healthcare, education, and tourism. He also commended the UT administration for achieving saturation in many social security schemes.

**Byte - PM Modi**

The Prime Minister said the development of rail and road networks has given a major boost to tourism. Highlighting various ongoing tourism projects in the region, he said the Union Territory has become one of the popular tourist attractions in the country.

**Byte - PM Modi**

He said the vision of a developed India can only be achieved by the creation of a healthy India. Saying that his government is very sensitive to the needs of the common man, the Prime Minister highlighted the efforts of his government to strengthen health infrastructure and expand the network of Janaushadhi Kendras to provide medicines at affordable prices to the people.

**Byte - PM Modi**

Mr. Modi also said that Mission Manufacturing will benefit the region in the future, as it has emerged as an industrial center over the decade. He said industrial development in the region has not only created new employment opportunities but also empowered the tribal population.

Earlier, Prime Minister Narendra Modi inaugurated the first phase of NaMo Hospital at Silvassa. The 450-bed NaMo Hospital has been built at a cost of over 460 crore rupees. He also inaugurated and laid the foundation stone for 62 projects worth 2,587 crore rupeesat Silvassa. These include various village roads and other road infrastructure, schools, health and wellness centers, Panchayat and administrative buildings, Anganwadi centers, and water supply and sewage infrastructure, among others.

In the evening, the Prime Minister will travel to Sura, Gujratt to launch the Surat Food Security Saturation Campaign. About 2 lakh beneficiaries in Surat will receive benefits under the Pradhan Mantri Garib Kalyan Anna Yojana (PMGKAY). Tomorrow, on the occasion of International Women's Day, Mr. Modi will attend the 'Lakhpati Didi

Sammelan' in Navsari. The Prime Minister will disburse over 450 crore rupees in assistance to 2.5 lakh women from more than 25,000 Self-Help Groups.

**PM MAURITIUS VISIT**

Prime Minister Narendra Modi will be on a two-day visit to Mauritius from the 11th of this month. Briefing the media in New Delhi this afternoon, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said the Prime Minister will attend the National Day celebrations of Mauritius, which fall on the 12th of March, as the chief guest. A contingent of Indian Defence Forces will participate in the celebrations along with a ship from the Indian Navy. During the visit, the Prime Minister will call on the President of Mauritius, meet with the Prime Minister of Mauritius, and hold several other meetings with important dignitaries and senior leaders from the country.

**VAISHNAW IT CONCLAVE**

Electronics and IT Minister Ashwini Vaishnaw has stressed the importance of industry-academia collaboration in preparing the next generation for AI-driven industries. Addressing a conclave in New Delhi today, Mr. Vaishnaw said 240 universities across India are being equipped with AI and semiconductor design tools from many leading global players. He called on academia to scale such initiatives across hundreds more institutions to ensure students graduate with hands-on experience relevant to industry needs. He said India must develop its own technologies and products, positioning itself among the world's top five technology nations. He said five semiconductor units are under construction, and this year, people will see the first Made-in-India chip roll out. He called upon everyone to harness the nation's talent and confidence to drive innovation and become leaders in the global digital economy.

**FUR. REV. TN ACCIDENT**

Five passengers were killed and more than twenty were injured in an accident today at Tiruttani Sholingur Highway, in Tamil Nadu, this evening. The accident occurred when a **tipper** lorry rammed against a Government owned bus. The injured have been admitted to Tiruttani and nearby hospitals for treatment.

**SYRIA VIOLENCE**

In Syria, more than 70 people include 16 security personnel were killed and dozens were wounded in violent clashes between Syrian security forces and gunmen loyal to deposed ruler Bashar al-Assad in the coastal province of Latakia today.

The violence erupted in Jableh, a town in Latakia province, as security forces launched operations to root out Assad loyalists who have regrouped in the mountainous coastal region. The clashes began when gunmen linked to an Assad-era commander, Suhail al-Hassan, attacked security patrols and checkpoints. In response, government forces launched helicopter strikes on a village in Latakia. Security forces have been deployed in and around Jableh to restore order.

The latest violence is part of Syria's ongoing instability following the fall of Bashar al-Assad's regime in December 2024. His ouster, led by Hayat Tahrir al-Sham

rebels, marked the end of his 24-year rule and the Assad family's five-decade hold on power.

**JAISHANKAR-DUBLIN**

External Affairs Minister Dr S Jaishankar has said that India today finds increasing convergences with Europe and highlighted the growth of the Indian economy. In his speech at University College Dublin today, Mr. Jaishankar recalled European Commission President Ursula von der Leyen's recent visit to India along with 21 Commissioners. He noted that India and the EU have been negotiating for a free trade agreement for almost 23 years and expressed hope that the exercise will end by the end of this year.

The Minister said, India is the fifth biggest economy and it will definitely be the third by the end of this decade. He said, there is a lot that we see going on with Europe and again Ireland, as an integral part of that, would obviously reap the benefits. He said that India and Ireland have a very robust level of trade and the leading companies of both nations have established a presence in each other's economies.

Highlighting the bilateral ties between two nations, Dr Jaishankar said, economically today there is a very robust level of trade and it is currently estimated at about 16 billion pound. The External Affairs Minister said, he is confident that India and Ireland believe in the need for a world order in international law and value international regimes and cooperation. He said, for that very reason, it is essential that such regimes are contemporary, fair and non-discriminatory. Dr Jaishankar said, today, the nature of the international system itself is an important subject of conversation between countries like India and Ireland.

**MEA-BRIEFING**

The Ministry of External Affairs today said that India and the United States of America are in the process of advancing discussions on a multi-sector Bilateral Trade Agreement. Briefing the media in New Delhi today, MEA spokesperson Randhir Jaishwal said that during Prime Minister Narendra Modi's visit to the US last month, both sides announced plans to negotiate a mutually beneficial, multi-sector Bilateral Trade Agreement. He said Commerce and Industry Minister Piyush Goyal was in the US and met with his counterparts. Mr. Jaishwal said the objective of the BTA is to strengthen and deepen bilateral trade, increase market access, reduce tariff and non-tariff barriers, and deepen supply chain integration.

**(S/B - RANDHIR)**

On the security breach during the visit of External Affairs Minister Dr. S. Jaishankar to the UK, Randhir Jaishwal said that India has conveyed its deep concern to the UK authorities.

**SOUTH KOREA-PREZ RELEASE**

In South Korea, a district court has cancelled the arrest of impeached President Yoon Suk Yeol in connection to the martial law declaration. Following the court order, Mr. Yoon was reportedly released from the detention centre. The impeached president's lawyers had submitted a petition last month to nullify his detention. They contended

that the arrest was not legitimate, citing the prosecution's extended delay in filing formal charges against him. With his release, Mr. Yoon will be able to stand trial without physical detention.